# Medical Camp – Free Eye Check –up Camp – 24.02.2021

## Report

NSS Units of KBN College along with Amaravathi Eye Hospitals, Vijayawada has organized a Free Eye Check-up Camp on 24th February, 2021. Vavilala Rajanikanthu Sarma was the Chief Guest to this Eye Check-up Camp. He suggested that every citizen should be aware and careful of diseases of eye. Your eyes are affected by your lifestyle and health conditions elsewhere in your body. The Secretary & Correspondent of our College appreciated the Management of Amaravathi Eye Hospitals for their generosity in coming up with free eye camp. Dr. Nadella Venu, Dr. Ketheneni Sailaja, Dr. Hanumantha Bhanu Kumar, Dr. Sai Teja, assisted this camp.

Principal Sri E. Vara Prasad, Vice-Principal Dr. K. Naveen Kumar, NSS Coordinators, E.O Sri N. Srinivasa Rao and Office Superintendent Sri Srinivas has participated in this programme.

# NEWSPAPER CLIPPINGS

## నేత్రసంబంధిత వ్యాధులపై అప్రమత్తం



వన్‌టౌన్, ఫిబ్రవరి 24 (ప్రభన్యూస్) : నేత్ర సంబంధిత వ్యాధులపై ప్రతి ఒక్కరూ సంపూర్ణ అవగాహనతో అప్రమత్తంగా ఉండాలని అమరావతి ఐ ఆసుపత్రి గౌరవాధ్యక్షులు, సీనియర్ పాత్రికేయులు వావిలాలరజనీ కాంత్ శర్మ అన్నారు. పాతబస్తీలోని కేబియన్ కళాశాలలో ఉద్యోగులు, విద్యార్ధులకు ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన విశిష్ట అతిధిగా హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన కేబి యన్ కళాశాల కార్యదర్శి తూనుగుంట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ కళాశాల విద్యా ర్ధుల కోసం మంచి కార్యక్రమాన్ని నిర్వ హించిన ఆసుపత్రి యాజమాన్యాన్ని అయన అభినందించారు. ఈ కార్యక్రమంలో వైద్య నిపుణులు డాక్టర్ నాదేల్ల వేణు, శైలజ కేతినేని, హను మంతు, బానుకుమార్, సాయితేజ, దేవీ వైద్య సేవలందించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఇ. వరప్రసాద్, వైస్ ప్రిన్సి పాల్ డాక్టర్ నవీన్ కుమార్, అధ్యా పకులు పాండురంగారావు, కార్యని ర్వహణాధికారి నాగండ్ల శ్రీనివాసరావు, మేనేజర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ ఆంధ్రప్రభ Thu, 25 February 2021 https://epaper.prabhan

## నేత్ర వైద్య శిబిరం

వన్‌టౌన్ (విజయవాడ పశ్చిమ): ప్రతి ఒక్కరూ కంటి సమస్యలపై శ్రద్ధ పెట్టాలని కేబీఎస్ కళాశాల కార్యదర్శి తూనుకుంట్ల శ్రీనివాసు అన్నారు. అమరావతి ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో కేబీఎస్ కళాశాల ప్రాంగణంలో నేత్ర వైద్య శిబిరం బుధవారం నిర్వహించారు. వైద్యులు డాక్టర్ నాదెళ్ల వేణు, డాక్టర్ శైలజ కేతినేని వైద్య సేవలను అందించారు. హాస్పిటల్ గౌరవాధ్యక్షులు వావిలాల రజనీకాంతశర్మ, ప్రిన్సిపాల్ వరప్రసాద్ పాల్గొన్నారు.

సాక్షి అమరావతి Thu, 25 February 2021 https://epaper.sakshi.com/

ఈనాడు epaper.eenadu.net

## విద్యార్థులకు ఉచిత నేత్ర పరీక్షలు

**చిట్టినగర్, న్యూస్‌టుడే:** కొత్తపేటలోని కేబీఎస్ కళాశాలలో అమరావతి ఐ ఆసుపత్రి ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులు, అధ్యాపకులకు ఆధునిక సాంకేతిక యంత్రాలపై నేత పరీక్షలు నిర్వహించినట్లు ఆసుపత్రి గౌరవ అధ్యక్షుడు వావిలాల రజనీకాంత్ శర్మ తెలిపారు. దృష్టి లోపం ఉన్న విద్యార్థులకు ఈ సందర్భంగా కంటి పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. మరికొంత మందికి మందులు రాసి ఇచ్చారు. వైద్యులు నాదెళ్ల వేణు, కేతినేని శైలజ, హనుమంతు, బానుకుమార్ సాయితేజ లు వైద్య సేవలు అందించారు. ఈ శిబిరాన్ని కళాశాల కార్యదర్శి తూనుగుంట్ల శ్రీనివాస్, ప్రిన్సిపల్ వరప్రసాద్ ప్రారంభించారు.

Date : 25/02/2021 EditionName : ANDHRA PRADESH( AMARAVATI. ) PageNo :







